"నానే సెయ్యనేదుబాబూ. పతీపూర్ణోమూ ఒకటి, రెండుకోళ్లు న్నాయ్‌బాబూ?"

"ఛప్! నేనడిగేదానికి సమాధానం చెప్పు. నివ్వెందుకీ పాడుపని చేస్తున్నావ్?"

సన్యాసి దీనంగా "బాబూ! కూటికుక్క నాగకోత్రంతో యిది సెయ్యనేదు. నాకడుపా-గంజి నేకపోయినా నానుండగలనుబాబో; సూసినారాయీ పచ్చుల్ని. ఈ కాలంలో నా కూలిపనా నేదు-ఉన్న మూరాజులా సెయ్యి దులపరు. ఈపచ్చుల్ని మాడ్చేసినాను. ఎండి పోయి యీసురోమని వుంటే-ఆటియేపు సూస్తావుంటే నా పేగులు తెగిపోయేవిబాబూ! నాకు మరెవురున్నారు-మీకు తెలీదా? పెళ్లమా పిల్లాలా? ఇయ్యేనాకు పిల్లలుబాబూ!" మరికాస్త దగ్గరగా జరిగి ఆ మాసిన గడ్డం పైకి యెత్తుతూ "సూడండిబాబో! ఒక్క రెండు నెలలు ఓర్పండి. సంకురోతిరి పందాలకి సచ్చిన పెద్దనాయుడికోడి పుంజుమాంసం మీకు పంపనా? ఈ పుంజు యిప్పుడు బాగా బలిసిందిబాబో. మన అయ్యగోరికి యీ అవుపాలు నేకండా సేస్తానా? పెద్దపాడు పెద్దగొల్లోడి పోతుని తరిమేసి యీ గొఱ్ఱె పోతు యీ ఊరిపేరు నిలబెట్టదా?"

"ఈ నిముషంనుంచీ. యీ వ్యాపారం మానమంటున్నా! వింటావాలేదా?"

సన్యాసి కాళ్లావేళ్లా పడ్డాడు. "బాబూ నాను సేస్తున్న పనితప్పె

ఇంతవరకు అణగారిన నిప్పులాంటి కోపం రాజుకుపోయింది. మండి పోతూ "వాడికేం? ఇటు యీ ముసలాల్లు పింఛనీతో బ్రతుకు తున్నారు. అటు ఒక్కడే కొడుకు - ఎన్ని నీతికబుర్లయినా అడ తాడు. సాలా అయిదుగురి పిల్లలతో యీ యిరవై రాళ్ళతోనూ సంసారం చెయ్యమను - తెలిసొస్తుంది. ఇచ్చేది యేగానీగానీ- అబ్బబ్బ అందరూ మొగుళ్లేనే!"

సుబ్బారావు ఆ మరుసటిరోజు పొదయం మొదటి బస్సుకే పట్నం వెళ్ళిపోయాడు. మళ్ళీ ప్రొహిబిషన్ యిన్స్పెక్టరుని కలుసు కొని అయింటి సరిహద్దులిచ్చాడు. ఇందులో గ్రామమునసబుకు పెద్దలకు కూడా భాగముందని చెప్పాడు. వాళ్ళనుకూడా పట్టుకొనే ప్రయత్నం చెయ్యాలని పట్టుబట్టి చెప్పాడు. ఇన్స్పెక్టర్ "మీరింత నాక్కి చెప్పాలటండీ? మా డ్యూటీమాది. మీరింత సహాయం చేస్తున్నందుకు మా అందరి కృతజ్ఞత!"

ఈ సాదరమైన వాక్యాలు సంతోషంగా స్వీకరించి మూడో రోజు పొదయమే మళ్ళీ యిన్స్పెక్టరుని కలుసుకున్నాడు. సుబ్బా రావును చూడగానే ముఖం ముడుచుకుంటూ "ఏమండీ! తప్పుడు రిపోర్టు లెందుకిస్తారు. సరిగ్గా తెలియకపోతే పూరుకుంటే మంచిదిగా అనవసరంగా మాకాలం వృథా అయ్యింది."

సుబ్బారావు నోటిపెంబడి మాటరాడానికి కొంత వ్యవధి పట్టింది. "నే చెప్పిన యింటికే వెళ్ళారా!"

"ఆ ఒక్క యిల్లేకాదు. ఊరియిళ్ళన్నీ గాలించేశాం! సన్యాసి

